ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షుడిగా విద్యా వెంకట్

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 17 : ప్రజా ఆలోచనా అధ్యక్షుడిగా విద్యా వెంకట్ నియమితులయ్యాడు. బుధవారం ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు ఉప్పల గోపాలరావు నూతన అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్ట్ విద్యా వెంకట్‌కు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ఓ ప్రకటనను విడుదల చేశాడు. 1976లో ఏర్పాటు చేసిన ప్రజా ఆలోచన వేదిక నాటినుంచి నేటి వరకు పారిశుధ్య కార్మికులు, వ్యవసాయ కూలీలు, రైతులు, అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రజా ఆలోచన వేదిక చట్టానికి లోబడి ధర్మబద్ధంగా పనిచేస్తుందని తెలిపారు

కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

టమాట 23, వంకాయ 35, బెండకాయ 28, పచ్చిమిర్చి 45, బజ్జి మిర్చి 55, కాకరకాయ 58, బీరకాయ 45, క్యాబేజి 21, ఫ్రెంచ్ బీన్స్ 55, క్యారెట్ 40, కాలీఫ్లవర్ 23, దొండ 35, చిక్కుడు 40, గోరు చిక్కుడు 45, బీట్‌రూట్ 21, క్యాప్సికం 55, ఆలుగడ్డ 23, కీరా 15, దోసకాయ 18, సొరకాయ 9, పొట్లకాయ (1) 15, కందగడ్డ 55, ఉల్లిపొరక 55, ఉల్లిగడ్డ 20, చింతకాయ 37, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 9, చామగడ్డ 60 ముల్లంగి (1) 4 నుంచి 6, మొరంగడ్డ 28, గుమ్మడికాయ 18, నిమ్మకాయలు(12) 32 నుంచి 36, మునగకాయ(1) 10 నుంచి 12, పచ్చి బఠాని 40, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 280, అల్లం 140, వెల్లుల్లి 280, చింతపండు 140, కరివేపాకు 80

ప్రజా సమస్యలు పరిష్కరిస్తా

రెయింబో విస్తాస్ రాక్ గార్డెన్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలతో సమావేశంలో ఎమ్మెల్యే కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 17 : రెయింబో విస్తాస్ రాక్ గార్డెన్‌లో ప్రజా సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం రెయింబో విస్తాస్ రాక్ గార్డెన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బండి మధుసూదన్‌రెడ్డి, కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే కృష్ణారావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ.. కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ విజయాన్ని అందించిన ఓటర్లందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గేటెడ్ కమ్యూనిటీ కాలనీలలో నివసిస్తున్న ప్రజలంతా ఆదరించి ఓటేసారని.. మరోసారి సేవ చేసేందుకు అవకాశం

రెయింబో విస్తాస్ రాక్ గార్డెన్‌లో.. సమావేశంలో ఎమ్మెల్యే కృష్ణారావు

కల్పించిన ప్రలజందరి రుణం తీర్చుకుంటానన్నారు. రెయింబో విస్తాస్ రాక్ గార్డెన్‌లో ప్రజలందరికీ అందుబాటులో ఉండి సేవ లందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావుకు అధ్యక్షుడు బండి మధుసూదన్‌రెడ్డి కుటుంబ సభ్యులు శాలువాతో సన్మాంచి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గేటెడ్ కమ్యూనిటీ కాలనీ అసోసియేషన్ నేతలు జయకృష్ణ, రామ్‌కిరణ్, ప్రసాద్, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇంద్రారెడ్డి తదితరులున్నారు.

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును శాలువాతో సన్మానిస్తున్న బండి మధుసూదన్‌రెడ్డి కుటుంబ సభ్యులు

సమస్యల పరిష్కారమే ధ్యేయం: ఎమ్మెల్సీ

ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసిన ప్రజలు

దుండిగల్,జనవరి17:ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, సంక్షేమసంఘాల ప్రతినిధులు, ప్రజలు బుధవారం శంభీపూర్‌లోని ఆయన కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ, తమ బస్తీలు, కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఆయా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అదేవిధంగా పలువురు నేతలు, కార్యకర్తలు ఆయనకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

అజ్మీర్ దర్గాకు చాదర్‌ను సమర్పించిన ఎమ్మెల్యే కేపీ

కుత్బుల్లాపూర్,జనవరి17: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తన మొక్కును తీర్చుకునేందుకు అజ్మీర్ దర్గాకు చాదర్‌ను బుధవారం సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు-మైనార్టీ నాయకులు డాక్టర్ హుస్సేన్, అబ్దుల్‌ఖాదీర్, సయ్యద్ రషీద్, అమీర్‌ఖాన్, మహమ్మద్ యూసుఫ్, ఎండీ సిద్దిక్, హజ్రత్‌అలీ, ఫెరోజ్, ఇబ్రహీం, ఇమ్రాన్‌బేగ్, మూసాఖాన్, మన్నన్, మంజూర్‌అలీ, అల్లావుద్దీన్, హసీం తదితరులు పాల్గొన్నారు.

• షాపూర్‌నగర్ రైతుబజార్ వద్ద ఉన్న బేతేలు ప్రార్థన మందిరం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ క్రిస్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన సభలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరిస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, పాక్స్‌డైరెక్టర్ పిరిశె శ్రీనివాస్‌యాదవ్, సీనియర్ నాయకులు గుబ్బాల లక్ష్మినారాయణ, సిద్దిక్, క్యూసీసీఎ చైర్మన్ చౌరి, అధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి అబ్రహం, పాస్టర్ ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అజ్మీర్ దర్గాకు చాదర్‌ను సమర్పిస్తున్న ఎమ్మెల్యే కేపీ కేపీ వివేకానంద్

మైనార్టీ గురుకుల పాఠశాలలో దరఖాస్తుల ఆహ్వానం

మియాపూర్, జనవరి 17 : శేరిలింగంపల్లి మండల మైనార్టీ గురుకుల పాఠశాలలో 2024-25 విద్యాసంవత్సరానికి 5వ తరగతితో పాటు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ చందర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ బైపీసీ ఎంపీసీలలో మైనార్టీ, నాన్ మైనార్టీలు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. 6, 7, 8 తరగతులలోనూ దరఖాస్తులను స్వీకరిస్తున్నామన్నారు. 5వ తరగతిలో ముందుగా వచ్చిన విద్యార్థులకు సీట్ల కేటాయింపు జరుగుతుందని, ఇతరులకు లక్కీ డ్రా ద్వారా ఇస్తారన్నారు. ఈ నెల 18 నుంచి ఫిబ్రవరి 6వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతుందని ఇక్కడి పాఠశాలతో పాటు www.tmreistelanagana.cgg.gov.in ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను సమర్పించవచ్చునని ప్రిన్సిపాల్ చందర్‌రెడ్డి పేర్కొన్నారు. దరఖాస్తులు ఇతర వివరాలకు 7331170805 సంప్రదించాలని తెలిపారు.

సైకిల్‌పై అయోధ్యకు బయలుదేరిన రామ భక్తులు

అల్లాపూర్,జనవరి17: అయోధ్య రామ మందిర నిర్మాణం శ్రీరాముని విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం దేశ ప్రజల చిరకాల కల అని గురుస్వామి పవన్ తెలిపారు. కబీర్‌నగర్‌కు చెందిన మానుక సాయి యాదవ్ ఆధ్వర్యంలో ఈ నెల 22న అయోధ్యలో జరిగే శ్రీరామ మందిర ప్రారంభం కార్యక్రమానికి సైకిల్ యాత్రతో బయలుదేరి వెళ్లారు. అభినాయక్, తిరుమలేశ్, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

ఇంటింటికీ అయోధ్య రాములోరి అక్షింతలు

బాలానగర్, జనవరి 17 : అయోధ్య నుంచి నగరానికి వచ్చిన అక్షింతలను ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ అంజయ్యనగర్‌లో ఇంటింటికీ పంపిణీ చేశారు. బుధవారం డివిజన్ పరిధిలోని హస్మత్‌పేట అంజయ్యనగర్‌లో తడక సంతోష్ కుమార్, బోయిని గోపాల్ ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో పలువురు సభ్యులు ఇంటింటికీ తిరుగుతూ అక్షింతలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 22వ తేదీన అయోధ్య రామమందిర ఆలయం కోట్లాది ప్రజల శ్రీరామ నామస్మరణల మధ్య ఘనంగా ప్రారంభోత్సవం జరుగనున్నదని పేర్కొన్నారు. కార్యక్రమంలో సుజాత, ఈశ్వరి, శ్రీకన్య పాల్గొన్నారు.

అయోధ్య రాములోరి అక్షింతలు అంజయ్యనగర్‌లో పంపిణీ చేస్తున్న బస్తీవాసులు

విద్యార్థులు వన్‌టైమ్ చాన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 17 : జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ ఇంజినీరింగ్ విద్యార్థులు కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) వన్‌టైమ్ చాన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని వర్సిటీ పరీక్షల విభాగం డైరెక్టర్ కె.వెంకటేశ్వర్‌రావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 18 నుంచి 27 వరకు కంప్యూటర్ బేస్డ్ పరీక్ష, బీవీఆర్ఐటీ ఉమెన్స్ ఇంజినీరింగ్ కళాశాల, ఎంజీఐటీ ఇంజినీరింగ్ కళాశాల, మహావీర ఇంజినీరింగ్ కళాశాల, కేశవ మెమోరియల్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ పరిధిలోని బీటెక్, ఎంటెక్, బీఫార్మసీ, ఎంఫార్మసీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కోర్సులను పూర్తి చేసుకోవాలని కోరారు.

బిల్డింగ్‌పైనుంచి దూకి వ్యక్తి ఆత్మహత్య

జగద్గిరిగుట్ట, జనవరి17: అపార్ట్‌మెంట్ పైనుంచి దూకి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ క్రాంతికుమార్ వివరాల మేరకు.. గాజులరామారం డివిజన్ కైలాస్‌హిల్స్‌కాలనీ మణిదీప్ అపార్ట్‌మెంట్లో శ్రీనివాస్(48) వాచ్‌మన్‌గా పనిచేస్తూ అక్కడే భార్యతో కలసి ఉంటున్నాడు. అదే అపార్ట్‌మెంట్‌లో బైక్‌లో నుంచి పెట్రోల్ చోరీ జరగడంతో నివాసితులు మంగళవారం అతన్ని మందలించారు. ఈ విషయమై శ్రీనివాస్ రాత్రి భార్య యామినితో గొడవపడ్డాడు. అతర్వాత ఆమె నిద్రపోగా ఆపార్ట్‌మెంట్ పైకెక్కి కిందకు దూకాడు. తీవ్రంగా గాయపడ్డ శ్రీనివాస్ సంఘటనాస్థలంలోనే మృతిచెందాడు. అతనిభార్య, అపార్ట్‌మెంట్‌వాసులు బుధవారం ఉదయం గమనించగా కింద కనిపించాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనాస్థలంలో వివరాలు సేకరించారు. మృతదేహాన్ని గాంధీకి తరలించి కేసునమోదు చేశారు.

గుర్తుతెలియని వృద్ధురాలి మృతదేహం లభ్యం

మూసాపేట, జనవరి17: గుర్తుతెలియని ఓ వృద్ధురాలి మృతదేహం లభ్యమైన సంఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. కూకట్‌పల్లి ఎస్సై రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. మూసాపేట వై జంక్షన్ మెట్రో ఫిల్లర్స్ 868, 869 మధ్యలో వృద్ధురాలి మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. కాగా ఎలాంటి ఆధారాలు మృతురాలి వద్ద లభించకపోవడంతో సుమారు 60 నుంచి 65 ఏండ్ల వయస్సు ఉటుందని.. ఆమె యాచకురాలిగా భావించి కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించామని తెలిపారు.

రోడ్డు ప్రమాద మృతురాలి వివరాలు లభ్యం

జగద్గిరిగుట్ట, జనవరి17: ఆటోలో ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు పడిపోయి మృతిచెందిన మహిళ వివరాలు లభ్యమయ్యాయి. సిద్దిపేట జిల్లా అక్కంపేట మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన ఎల్లమ్మ(55) మంగళవారం హైదరాబాద్ ఉప్పల్‌కు వచ్చింది. ఓ శుభకార్యంలో పాల్గొని ఆ తర్వాత ఆల్విన్‌కాలనీలో ఉండే కుమార్తె వద్దకు వెళ్లేందుకు బస్‌లో జగద్గిరిగుట్టకు వచ్చింది. ఆపై ఆల్విన్ కాలనీకి ఆటోలో ముందువైపు కూర్చుని ప్రయాణిస్తున్న ఎల్లమ్మ హరిణిప్రియ బార్ సమీపంలో కిందపడి దుర్మరణం పాలైంది. గుర్తుతెలియని మహిళగా భావించిన పోలీసులు మృతదేహాన్ని గాంధీకి తరలించారు. తల్లి ఇంటికి రాకపోవడంతో బుధవారం ఆమె కుమార్తె లలిత జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్‌కు రాగా విషయం వెలుగు చూసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ఉచిత వైద్య శిబిరం

మేడ్చల్, జనవరి 17 : మేడ్చల్ మున్సిపాలిటీ గిర్మాపూర్‌లో మెడిసిటీ హాస్పటల్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని కౌన్సిలర్ వంగేటి లావణ్యహన్మంత్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మొత్తం 110 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 35 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారు.

PUBLIC NOTICE
TO WHOM SO EVER IT MAY CONCERN

My client Sri. Vinay Kumar Mishra & Prince Kumar Mishra, had purchased all that the Plot No. 202, admeasuring 266.66 Sq. Yards, at Dandamudi Enclave, in sy.no. 32 part, at Jidimetla Village, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District., under sale deed no. 25403/2023, registered at SRO, Quthbullapur, and one of the Link document No. 1969/2002, was laminated and now they have applied for loan with SBI. Those who have any objection over the said property & document may approach the undersigned within 15 days from the date of publication of this notice else, it will be treated as undisputed and he would proceed with the bank for loan.

Sd/- S.Arun Satya Prasad
Advocate
Room No.6, 4th Floor, Srinath Commercial Complex,
S.D. Road, Sec'bad.
Cell: 8008059359, 9494512513

చందానగర్ సబ్‌స్టేషన్ పరిధిలో..

శేరిలింగంపల్లి, జనవరి 17: చందానగర్ సబ్‌స్టేషన్ పరిధిలో 33/11కేవీ విద్యుత్ మరమ్మతుల కారణంగా పలు ప్రాంతాల్లో సరఫరాని నిలిపివేస్తున్నట్లు ఏఈ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు సాయిబాబా దేవాలయం, సిటిజన్ కాలనీ, శివాజీనగర్, భారత్ పెట్రోల్ బంక్ వెనకల గిడ్డంగి, హుడా ట్రేడ్ సెంటర్, వెంకట్‌రెడ్డి కాలనీ, రైల్‌విహార్ కాలనీ, పాతలింగంపల్లి రైల్వేస్టేషన్, లింగంపల్లి మటన్ మార్కెట్, పోలీస్ క్వార్టర్స్, గంగారం, ఇంజనీర్స్ ఎన్‌క్లేవ్, పీజేఆర్ స్టేడియం ఎదురుగా ఉన్న శివాజీనగర్, తారానగర్, హుడాకాలనీ, చందానగర్, వేంకటేశ్వర స్వామి దేవాలయం, చెన్నరెడ్డి హాస్పిటల్ ప్రాంతాల్లో సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

దుండిగల్,జనవరి17: విద్యుత్ వైర్లకు అడ్డుగా వచ్చిన చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా 33/11, బౌరంపేట్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలుప్రాంతాల్లో గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు కరెంట్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ, సాయి కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫలితంగా11కేవీ బౌరంపేట్ విలేజ్ ఫీడర్ పరిధిలోని బౌరంపేట్ విలేజ్, వజ్ర విల్లాస్, ప్రణీత్‌బ్లూమ్స్, ల్యాండ్ మార్క్- 2, కీర్తిహోమ్స్, సుకృతి హోమ్స్, అక్షయ డెవలపర్స్, ప్రణీత్ ప్రణవ్ విల్లాస్ తదితర ప్రాంతాల్లో కరెంట్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఎల్ఎఫ్ సబ్‌స్టేషన్ పరిధిలో..

33/11కేవీ ఎల్ఎఫ్ సబ్‌స్టేషన్, 11కేవీ ప్రగతినగర్ ఫీడర్ పరిధిలోని ప్రగతిస్కూల్ పరిసర ప్రాంతాలు, మధురానగర్ రోడ్డు, బచ్‌పన్ స్కూల్ పరిసర ప్రాంతాలు, అపురూపకాలనీ తదితర ప్రాంతాల్లో గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు కరెంట్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు.

11 కేవీ ఫీడర్స్ పరిధిలో..

బాలానగర్, జనవరి 17 : 11 కేవీ ఫీడర్స్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని బోయిన్‌పల్లి డివిజనల్ ఇంజినీర్ భిక్షపతి సూచనల మేరకు సెంట్రల్ బ్రేక్‌డౌన్ ఏడీఈ (సీబీడీ ఏడీఈ) పణ్యాల శ్రీనివాస్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. 11కేవీ వండర్‌ప్లాస్టిక్స్, సంచారపురి కాలనీ ఫీడర్ల పరిధిలోని ఎస్‌వీసీఐఈ, సాక్షి, బాలానగర్ వండర్ ప్లాస్టిక్స్, జైదుర్గ స్టీల్, రెడ్డి స్టీల్, హెచ్‌పీ పెట్రోల్ బంక్, సంచారపురికాలనీ, పబ్లిక్ సెక్టార్‌కాలనీ, ఉమనగర్, రిలయన్స్ విల్లా, ముస్లింగ్రేవ్ యార్డ్, వాయునగర్, తెలంగాణ గార్డెన్స్ ప్రాంతంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుంది. మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5 వరకు టిబ్‌కాన్, రిలయన్స్ విల్లా ఫీడర్ల పరిధిలోని టిబ్‌కాన్, ఈకో ప్యానెల్స్, క్యూపీఎస్ ల్యాబ్స్, ఆంధ్రా ఇండస్ట్రీ, మలానికాలనీ, రిలయన్స్ విల్లా, తాడ్‌బంద్, స్వీట్‌హర్ట్ హోటల్, శ్రీ చైతన్య స్కూల్, బ్రిలియంట్ స్కూల్, రాఘవేంద్ర హాస్పిటల్ వెనకభాగం, సత్యటవర్స్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.

నిధుల విడుదలలో ఆలస్యం కాకుండా చూడండి

జడ్సీని కలిసిన ఎమ్మెల్యే అరెకపూడి

మియాపూర్, జనవరి 17 : డివిజన్ల అభివృద్ధి నిధుల మంజూరులో జాప్యం లేకుండా చూడాలని జడ్సీని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కోరారు. తమ ప్రభుత్వ హయాంలో నెలకు రూ.8 కోట్ల మేర నిధులు మంజూరు చేశామని ప్రస్తుత ప్రభుత్వ హయాంలో రూ.4 కోట్లే విడుదలవుతున్నా అవీ ఆలస్యం అవుతున్నాయన్నారు. శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఐఏఎస్ అధికారిణి స్నేహ శబరీష్‌ను కార్పొరేటర్లు హమీద్ పటేల్, రాగం నాగేందర్‌యాదవ్, మంజుల రఘునాథ్‌రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్, మాజీ కార్పొరేటర్ సాయిబాబాలతో కలిసి ఎమ్మెల్యే గాంధీ బుధవారం ఆమె కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. డివిజన్ల అభివృద్ధికి నిధుల మంజూరులో జాప్యంతో ఇబ్బందులు ఎదరవుతున్నాయన్నారు. వర్షాలకు దెబ్బతిన్న రహదారులకు కనీసం మరమ్మతులు సైతం చేయలేని పరిస్థితులు నెలకొంటున్నాయన్నారు. జడ్సీ శ్రద్ధ వహించి నిధుల మంజూరులో ఆలస్యం కాకుండా చూడాలని, చెరువుల అభివృద్ధి, రహదారుల మరమ్మతులు సకాలంలో పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని జడ్సీ స్నేహ శబరీష్‌ను కోరారు.

• శేరిలింగంపల్లి డివిజన్ గచ్చిబౌలి ఇందిరానగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో కాలనీవాసులు ఎమ్మెల్యే గాంధీకి వినతిపత్రం సమర్పించారు. డీఎల్ఎఫ్ పరిసర ప్రాంతంలో మురుగునీరు రహదారులపైకి చేరి తీవ్ర దుర్గంధంతో పాటు అపరిశుభ్రకర పరిసరాలు నెలకొంటున్నాయని కాలనీ వాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సయ్యద్, జమీల్, షఫీ, ఇక్బాల్, శేఖర్, రాజేంద్ర, జోషి పాల్గొన్నారు.

జడ్సీ స్నేహ శబరీష్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు

ఎమ్మెల్యే గాంధీకి వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్

యువతి అదృశ్యం

జమీర బేగం (ఫైల్)

బాలానగర్, జనవరి 17 : ఇప్పుడే వస్తానంటూ బయటకు వెళ్లిన ఓ యువతి తిరిగి ఇంటికి రాలేదు. ఈ సంఘటన బాలానగర్ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ కె.భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఫతేనగర్ డివిజన్ పరిధి గౌతంనగర్‌కు చెందిన జమీర బేగం అలియాస్ సానియా (19) తల్లి ఆరోగ్యం సరిగ్గాలేక పోవడంతో ఇంటి వద్దనే ఉంటూ తల్లిని చూసుకుంటుంది. ఈనెల 15న సోమవారం ఉదయం 11 గంటలకు బయటకు వెళ్తూ ఇప్పుడే వస్తానంటూ బయటకు వెళ్లింది. ఇంటికి తిరిగి రాకపోవడంతో అనుమానంతో ఇంట్లో చూడగా తనకు చెందిన సర్టిఫికేట్లు, దుస్తులు తీసుకొని వెళ్లినట్లు గుర్తించారు. జమీర బేగం ఆచూకీ కోసం గాలించినా ఫలితం లేకపోవడంతో సోదరుడు సయ్యద్ మజర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

ముగిసిన ధనుర్మాస పూజలు

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 17 : స్వయంభువుగా వెలసి భక్తుల ఇలవేల్పుగా ప్రసిద్ధిగాంచిన ఎదులాబాద్ గోదా సమేత శ్రీమన్నారు రంగనాయకస్వామి ధనుర్మాస వ్రత పూజలు బుధవారం ముగిశాయి. మండలంలో ఎదులాబాద్‌లోని గోదాసమేత శ్రీమన్నారు రంగనాయకస్వామి ఆలయంలో ధనుర్మాస వ్రత పూజలను భక్తులు ఘనంగా నిర్వహించారు. ముగింపు సందర్భంగా మంగళవారం రాత్రి అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి పల్లకిలో ఊరేగించారు. కల్యాణ మండపంలో అమ్మవారిని దేదీప్యమానంగా అలంకరించి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు టీపీ లక్ష్మణాచార్యులు, గోవిందాచార్యులు, శేషాచార్యులు, రాజకోపాలచార్యులు, సేనామాచార్యులు, ఆదిత్యాచార్యులు, శ్రీవాస్తవాచార్యులు పాల్గొన్నారు.

ముగిసిన సంక్రాంతి సంబురాలు

మాదాపూర్‌లోని శిల్పారామంలో కొనసాగుతున్న శిల్పబజార్ నేషనల్, సంక్రాంతి సంబురాలు బుధవారం ముగిశాయి. ముగింపు వేడుకల్లో భాగంగా పలువురు కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా భరతనాట్య గురువు అంజు అరవింద్ శిష్య బృందం ప్రదర్శించిన భరతనాట్య నృత్యాలు, వరంగల్‌కు చెందిన నాట్య గువులు తాడూరి రేణుకల శిష్య బృందం కూచిపూడి, జానపద నృత్యాలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి.

– కొండాపూర్, జనవరి 17

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కొండాపూర్, జనవరి 17 : కొత్తగూడ సబ్‌స్టేషన్ పరిధిలో గురువారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు కొండాపూర్ ఏఈ రాజశేఖర్‌రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు హుండయ్ కార్యాలయం, మాతా భువనేశ్వరీ ఏరియా, ఎన్ కన్వెన్షన్ పరిసరాల్లో, హైటెక్ సిటీ నుంచి యశోధ దవాఖాన ప్రధాన రహదారిలో, మధ్యాహ్నం 12 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు సీసీఆర్‌టీ క్యాంపస్, రెయిన్‌బో హాస్పిటల్ పరిసరాల్లో, న్యూ వైట్ ఫీల్డ్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.

చందానగర్‌లో..

వేమనకాలనీ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు శ్రీరామ్‌నగర్, ఆర్ఎస్ బ్రదర్స్, వీఆర్‌కే సిల్క్స్, అన్నపూర్ణ ఎన్‌క్లేవ్, హరిజన బస్తీ, బీహెచ్ఈఎల్ ప్రధాన రహదారిలో, చందానగర్ పోలీసు స్టేషన్, గౌతమీనగర్, ఓల్డ్ బాంబే రోడ్డులో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఏఈ శ్రీనివాస్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

బాలాజీనగర్ సబ్‌స్టేషన్ పరిధిలో..

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 17 : బాలాజీనగర్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతందని ఏఈ శంకర్ ఓ ప్రకటనలో తెలిపారు. నేడు ఉదయం 9.30 గంటల నుంచి 11.30 గంటల వరకు పుల్లారెడ్డి కాంపౌండ్ ఏరియా, మైస్టిక్ విల్లాస్, సేవాలాల్‌నగర్ తండా పరిసర ప్రాంతాల్లో మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 వరకు కేపీహెచ్‌బీ కాలనీ 5వ ఫేజ్ పరిసర ప్రాంతాల్లో విద్యు